nirdhesham.com daily digital

# నిర్దేశం

మన దిశా నిర్దేశం

సంచిక: 15 | చీఫ్ ఎడిటర్ : యాటకర్ల మల్లేష్ | హైదరాబాద్ | శుక్రవారం | 15-09-2023 | పేజీలు: 2

## ఆలోచించాల్సిన అవసరం లేదు

- ఈడీ నోటీసుపై కవిత స్పందన



నిర్దేశం, నిజామాబాద్:

ఈడీ నోటీసుపై ఆలోచించాల్సిన, సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. గురువారం నిజామాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఈడీ నోటీసుపై విలేకరులు అడిగిన ప్రశ్నకు పై విధంగా స్పందించారు. నోటీసును పార్టీ లీగల్ టీంకు ఇచ్చానని, వారి సలహా మేరకు నడుచుకుంటానన్నారు. ఈడీ కేసు ఏడాది నుంచి టీవీ సీరియల్ తరహాలో నడుస్తోందని, ఎన్నికలు వస్తున్నందున కొత్త ఎపిసోడ్ ప్రారంభించారన్నారు.

## ఏసీబీ కోర్టు జడ్జికి 4+4 సెక్యూరిటీ



నిర్దేశం, విజయవాడ:

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కేసును విచారిస్తున్న విజయవాడ ఏసీబీ కోర్టు న్యాయమూర్తి హిమబిందుకు భద్రతను ఏర్పాటుచేశారు. ఆమెకు 4+4 గన్‌మన్లను కేటాయించారు. ఈ కోర్టులో చంద్రబాబు కస్టడీ పిటిషన్ ప్రస్తుతం పెండింగ్‌లో ఉంది. దీనిపై సోమవారం వరకు తీర్పు ఇవ్వొద్దని హైకోర్టు స్టే విధించింది.

## విలీనం బిల్లుకు గవర్నర్ ఆమోదం



నిర్దేశం, హైదరాబాద్ :

ఆర్టీసీ విలీనం బిల్లుకు ఎట్టకేలకు గవర్నర్ ఆమోదం తెలిపారు. దాదాపు నెల రోజుల తర్వాత ఆర్టీసీ బిల్లుపై గవర్నర్ తమిళిసై గురువారం ఆమోదముద్ర వేశారు. న్యాయశాఖ పరిశీలన తర్వాత బిల్లులోని అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అనంతరం బిల్లును ఆమోదిస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనానికి సంబంధించి ఇటీవల అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉండగా.. ఈ మేరకు ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలతో ఇటీవల గవర్నర్ సమావేశమయ్యారు. కార్మికుల సమస్యలు, విలీన ప్రక్రియకు సంబంధించి పలు సూచనలను గవర్నర్‌కు చేసినట్లు వారు తెలిపారు. బిల్లుపై తగిన సూచనలు తీసుకుని రెండ్రోజుల్లో ఆమోదం తెలుపనున్నట్లు గవర్నర్ చెప్పారని ఆర్టీసీ జేఏసీ నేతలు వెల్లడించిన విషయం తెలిసిందే. సరిగ్గా వారికి హామీ ఇచ్చిన విధంగానే రెండ్రోజులకు గవర్నర్ ఆమోద ముద్ర వేశారు.







# దోస్త్ మేరా దోస్త్

## అంటున్న బీజేపీ - బీఆర్ఎస్

- సీక్రెట్ ఒప్పందం?
- ఢిల్లీ లిక్కర్ కేసులో నోటీసులతో సరిపెడతారా.. కవిత అరెస్ట్ చేస్తారా..?
- బండి సంజయ్‌ను తప్పించడం వల్ల బీజేపీకి లాభమా..? నష్టమా..?

తెలంగాణ ప్రజలు తెలివైనోళ్లు. ప్రతి అంశాన్ని గమనిస్తుంటారు. బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయం బీజేపీ అనేది ఒకప్పటి మాట. కానీ, ఇప్పుడు బీఆర్ఎస్ ను ఓడించి అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్‌కే సాధ్యం అంటున్నారు ఆ పార్టీ శ్రేణులు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం వల్ల తెలంగాణలో బూస్ట్ ఇచ్చింది. అప్పటి వరకు అధికార బీఆర్ఎస్‌కు పోటీ బీజేపీ అనేది అందరి నోట వినిపించిన మాట. కానీ.. దోస్త్ మేరా దోస్త్ అంటూ సెంటర్‌లో బీజేపీ.. బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందం ఉందనేది జగమెరిగిన సత్యం. ఎపిషోడ్ లను మరిపించే విధంగా ఢిల్లీ లిక్కర్ కేసును విచారించిన ఈడీ అధికారులు సైలెన్స్ ఎందుకయ్యారనేది బీజేపీ పెద్దలే చెప్పాలి.

నిర్దేశం, హైదరాబాద్ :

ప్రత్యేక తెలంగాణ సెంటిమెంట్‌తో రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ కు గట్టి పోటీ ఎదురవుతోంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీతోనే పోటీ అని మేకపోతు గంబీరాన్ని ప్రదర్శిస్తుంది బీఆర్ఎస్. అయినా.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియా గాంధీ అనే వాయిస్‌ను పబ్లిక్‌లోకి తీసుకెళ్లడంలో కొంత మేర కాంగ్రెస్ సక్సెస్ అయ్యింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అధికార పార్టీని ఎప్పటికప్పుడు అటాక్ చేస్తూ ప్రజలలో కాంగ్రెస్ పార్టీ ఉనికిని కాపాడుతున్నాడు.

**కాంగ్రెస్ పార్టీ అంటెనే గ్రూప్ రాజకీయాలు..**

కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలు తగ్గుముఖం పట్టడానికి రాహుల్ గాంధీ ప్రత్యేక చొరవ చూపడమే కారణంగా చెబుతున్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీలోని గ్రూప్ రాజకీయాలు ప్రత్యార్థులకు లాభం చేసింది. గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను కేసీఆర్ తమ పార్టీలోకి చేర్చుకుని కాంగ్రెస్ పార్టీకి గట్టి దెబ్బ తీశాడు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు రాజకీయ భవిష్యత్ లేకుండా చేయడంలో కేసీఆర్ సక్సెస్ అయ్యారు. అయితే.. మారిన రాజకీయ పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీ రోజు రోజుకు పుంజుకుంటోంది. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటనే టాక్ పబ్లిక్‌లోకి వెళ్లడంతో కాంగ్రెస్‌కు రాజకీయ మైలేజ్ పెరిగింది.

### కవితకు మరోసారి ఈడీ నోటీసులు

ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఈడీ అధికారులు మరోసారి నోటీసులు జారీ చేశారు. శుక్రవారం విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. కేసులో నిందితుడిగా ఉన్నా అరుణ్ రాంచంద్ర పిళ్లై అప్రూవర్‌గా మారిన తరువాత కవితను విచారణకు పిలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. రాంచంద్ర పిళ్లై సీఆర్‌పిసి సెక్షన్ 164 కింద ప్రత్యేక న్యాయస్థానంలో వాంగ్మూలం ఇచ్చినట్లు తెలిసింది. అరుణ్ రాంచంద్రన్ పిళ్లై ఎమ్మెల్సీ కవిత బినామీగా ఈడీ ఆయనను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. ఇటీవల కవిత మాజీ ఆడిటర్‌ను సైతం ఈడీ విచారించిన సంగతి తెలిసిందే.

**ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత అరెస్ట్ లేనట్లేనా..?**

ఢిల్లీ లిక్కర్ కేసును ఆఘమేఘాల మీద విచారించిన ఈడీ అధికారులు మౌనవ్రతం పట్టారు. సీఎం కేసీఆర్ తనయ కల్వకుంట్ల కవితను పలుమార్లు లిక్కర్ కేసులో విచారణకు పిలిచిన ఈడీ అధికారులు ఇప్పుడు జోష్ తగ్గించారు. బీజేపీ.. బీఆర్ఎస్ రహస్య ఒప్పందంలో భాగంగానే కవితను అరెస్ట్ చేయద్దని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేంద్రంలో మళ్లీ బీజేపీ రావడానికి బీఆర్ఎస్ ఎంపీల మద్దతు ఇవ్వాలనే ఒప్పందంతోనే ఢిల్లీ లిక్కర్ కేసు డీలా పడి పోయిందనేది టాక్. తాజాగా లిక్కర్ కేసు నిందితుడు రాంచందర్ (మిగతా 2లో)

## మానవత్వం మంటగలిసిన వేళ

**ఆస్తుల కోసం రెండ్రోజులుగా ఇంటి ముందే మృతదేహం**



మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబందాలే అన్నాడు సోషలిస్ట్, కమ్యూనిష్టు పితామహుడు కారల్ మార్క్స్. నిజమే.. ఆర్థిక లావాదేవీల కోసం మానవత్వాన్ని మరిచి పోతున్నారు జనం.. డబ్బుల కోసం రక్త సంబంధమని చూడాకుండా హత్యలు చేసుకుంటున్న సంఘటలు కోకోల్లాలు.. కోరుట్లలో తన సొంత అక్క దీప్తిని చెల్లె చందన, ప్రియుడితో కలిసి హత్య చేసిన సంఘటన ఇంకా మరువలేము. తాజాగా సూర్యాపేట జిల్లా, మోతె మండలంలోని సిరికొండ గ్రామంలో ఇంటి పెద్ద మరణిస్తే ఆస్తుల పంపకం కోసం రెండు రోజులుగా అంతిమ సంస్కారాలు నిలిపివేసిన కుటుంభీకుల నిర్వాకం వెలుగులోకి వచ్చింది.

వివరాలు2లో..

# విజయభేరీతో కాంగ్రెస్ ఎన్నికల శంఖారావం

- 17న తుక్కుగూడలో సభ
- హాజరుకానున్న ముఖ్య నేతలు
- ఐదు హామీల ప్రకటన
- భారీ జన సమీకరణకు నేతల సన్నాహాలు



నిర్దేశం, హైదరాబాద్:

హైదరాబాద్‌లోని తుక్కుగూడలో ఈ నెల 17న నిర్వహించనున్న విజయభేరీ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల శంఖారావం పూరించనుంది. ఈ సభకు కేంద్ర ముఖ్య నాయకులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు ఇతర ముఖ్య నాయకులు హాజరుకానున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే ఐదు హామీలను ప్రకటించనుంది. సభను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గం నుంచి జనాలను తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు ఇప్పటికీ క్షేత్రస్థాయికి వెళ్లి సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. గతంలో బీఆర్ఎస్ నిర్వహించిన సభకంటే ఎక్కువ మందిని తరలించి సత్తాచాటాలని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు. సభ నిర్వహణకు కమిటీలు వేసి బాధ్యతలు అప్పగించారు. 16న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరుగుతున్నందున ముఖ్య నాయకు లంతా రెండు, మూడు రోజులు హైదరాబాద్‌లోనే ఉండనున్నారు. దీంతో తెలంగాణ కాంగ్రెస్ నాయకు లు సభ నిర్వహణను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.

**తెలంగాణపై కాంగ్రెస్ దృష్టి**

కర్ణాటకలో విజయం సాధించిన ఊపుతో కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణపై దృష్టి పెట్టింది. గతంతో పోలిస్తే తెలంగాణలో కాంగ్రెస్ పరిస్థితి మెరుగుపడింది. మరింత ఫోకస్ పెడితే అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ నాయకులు భావిస్తున్నారు. అంతేగాక ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన పార్టీగా తెలంగాణ ప్రజల ఓట్లు అడిగే హక్కు ఉందని భావిస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేస్తే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అండగా ఉంటారని అధిష్ఠానం భావించింది. కానీ రెండు ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు పరాజయం ఎదురైంది. కాంగ్రెస్ నాయకుల వైఫల్యం వల్లే విజయం దక్కలేదు. ఈ సారి ఎలాగైనా తాము తెలంగాణ ఇచ్చామని చెబుతూ అధికారం చేజిక్కించుకోవాలని భావిస్తున్నారు.

రెండు రోజులపాటు సీడబ్ల్యూసీ సమావేశాలు

కాంగ్రెస్ అత్యున్నత సిడబ్ల్యూసీ సమావేశాలు రెండు రోజులపాటు జరగనున్నాయి. తెలంగాణలో త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో క్యాడర్‌లో జోష్ పెంచడానికి హైదరాబాద్‌లో సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. సీడబ్ల్యుసీ పునర్ వ్యవస్థీకరణ తర్వాత తొలి సమావేశం హైదరాబాద్ లో నిర్వహించడం గమనార్హం. ఈ నెల 16, 17 తేదీలలో సమావేశాలు జగుతాయి. 16న మధ్యాహ్నం 2 గంటలకు సీడబ్ల్యూసీ సమావేశం ప్రారంభమవుతుంది. 17న ఉదయం 10.30 గంటలకు విస్తృత స్థాయి సమావేశం జరుగుతుంది. సాయంత్రం ఐదు గంటలకు తుక్కుగూడలో బహిరంగ సభ జరగనుంది.



## పట్టపగలే కారులో చోరీ

- ఆగి ఉన్న కారు నుంచి 5 లక్షలు చోరీ

నిర్దేశం, దామరచర్ల:

పార్కింగ్ చేసిన కారులో నుంచి ఐదు లక్షలు కొట్టేసిన ఘటన కలకలం చోటుచేసుకుంది. నల్గొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలో పట్టు పగలే దొంగలు రెచ్చిపోయారు. దామరచర్లకు చెందిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇంటి స్థలం విక్రయానికి సంబంధించి మిర్యాలగూడ రిజిస్ట్రేషన్ ఆఫీసులో పని పూర్తి చేసుకొని, అనంతరం తన మిత్రులతో కలిసి ఐదు లక్షల క్యాష్ కారులో పెట్టి భోజనం కోసం ఓ రెస్టారెంట్ ముందు వ్యాపారి కారు పార్కింగ్ చేశారు. వారిని అనుసరిస్తూ బైక్ మీద వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు రెప్పపాటులో పార్కింగ్‌లో ఉన్న కారు అద్దాలు పగలగొట్టి ఐదు లక్షల క్యాష్ బ్యాగుతో పరారయ్యారు. బాధితుడు వెంటనే వాడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దీనికి సంబంధించిన సీసీ ఫుటేజ్ వీడియో తాజాగా వైరల్ అయ్యింది. ఇది తెలిసిన వాళ్ళపనే అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.



## ‘జి20 సదస్సును బీజేపీ నిర్వహించినట్టుంది’

- పముఖ రచయిత్రి, బుకర్ ప్రైజ్ అవార్డు గ్రహీత అరుంధతీ రాయ్

వివరాలు2లో..



## రాష్ట్రంలో డ్రగ్స్ కల్చర్ పెరుగుతోంది: ఆర్ఎస్‌పి

రాష్ట్రంలో డ్రగ్స్ కల్చర్ విపరీతంగా పెరుగుతోందని, దీన్ని అరికట్టడంలో సీఎం కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా ఆరోపించారు. గురువారం ముస్లీం యునైటెడ్ ఫెడరేషన్ అధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌లో డ్రగ్, మర్డర్ కల్చర్ తోపాటు అధిక వడ్డీ వసూళ్లకు వ్యతిరేకంగా నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. - నిర్దేశం, హైదరాబాద్

## దీక్ష విరమించిన కిషన్ రెడ్డి



- కేసీఆర్ నుంచి తెలంగాణను బతికించుకోవాలి: ప్రకాశ్ జవదేకర్

వివరాలు2లో..